

# పరాజితులు

కె.వి. కృష్ణకుమారి

'అసలు ప్రేమంటే మీ ఉద్దేశ్యం రాజా. ప్రేమనే మాటపట్ల ఎంతో కళ్లల్లో తమాషాగా వెలిగి కనురెప్పల
ఏమిటి?' తేలిక తనం, ఆ భావన మీదే ఒక విధ మాటున అంతర్థానమై హృదయంలో
పేకముక్కల్ని చెకచెకా పంచుతూ మైన తిరస్కారభావం. అన్నిటినీ ఇంకిపోయాయి.
మాటిగా మూర్తి కళ్ళల్లోకి చూశాడు మించిన ఏదో విగూఢ నిర్లిప్తత, రాజా 'లష్యైజ్ ఫ్రెండ్' అంటారు అమర

వజ్ఞ్రాలు...' పెదాలమీదకు వేస్తున్న బలవంతంగా తప్పించుకుంటూ పేకముక్కలు అందుకున్నాడు రవి.

'నో నో, ప్రేమే దైవమంటారు భగ్న ప్రేమికులు...' పేక ముక్కలను వరుస క్రమంలో పేరుస్తూ నిండుగా నవ్వాడు మూర్తి.

'ఎవరండీ ఆ భగ్నప్రేమికులు యూస్‌లెస్ ఫెలోస్. తిని కూర్చోలేక తిన్నదరక్క వయసు తెచ్చే ఆలోచనలను అరికట్టుకో లేక, కంటికి నచ్చిన వ్యక్తి కనబడగానే, ఇంక వాళ్లే లోకంగా వాళ్లతోడిదే జీవితంగా, లేనిపోని గాలిమేడలు కట్టుకుని, స్వప్నలోకాల్లో విహరిస్తూ, తీరా అనుకున్నది కాకపోతే, అధఃపాతాళానికి కృంగిపోటం, జీవితంలో ఏదో పోగొట్టుకున్నట్టు పోజులు కొట్టటం అందరి సానుభూతికోసం దేబిరించటం, అడ్డమైన అలవాట్లకూ లొంగిపోటం.

ప్రేమే దైవమని ప్రచారం చేస్తూ—
ఆత్మను వంచించుకుంటూ—
చివరకు దిక్కులేని చావు చావటం—'

ప్రేమించటమే మహా పాపమన్నట్టు, వింతో నిర్లక్ష్యంగా మాట్లాడుతున్న రాజాని క్షణకాలం రెప్ప వాల్చకుండా చూసిన రవి, మౌనంగా తల దించుకున్నాడు. తిరిగి ఆటలోకి తల దూర్చటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్నాడు.

అటు తిరిగీ ఇటు తిరిగీ టాపిక్ మళ్ళా మొదటికే వచ్చింది. 'మిష్టర్ రాజా జీవితాన్ని మీరతి తేలిగ్గా తీసుకుంటారనే విషయాన్ని మీ మాటలే చెబుతున్నాయి. ప్రేమ మీద మీకు నమ్మకం గౌరవం లేకపోచ్చు — అంతమాత్రాన ప్రేమనూ ప్రేమికుల్నీ ద్వేషించాలని ఎక్కడా వ్రాసిలేదు కదండి—జీవితం జీవించటానికే అన్న మీ అభిప్రాయాన్ని నేను సమర్థిస్తాను కానీ—కేవలం జీవించటానికే జీవించే జీవితం సారంలేని చెరకు పిప్పిలాంటిది. కనీసం ఒక్కసారైనా ప్రేమనూ, ఆ అనుభూతులనూ జీవితంలో రుచి చూడాలంటాను నేను. అప్పుడు కాని లైఫ్‌లో పరిపక్వతనేదే వుండదు.

మీ దృష్టిలో ప్రేమకు అర్థం లేకపోవచ్చు. కానీ నా దృష్టిలో ప్రేమకు నిర్వచనం లేదు. సరిహద్దూ లేదు—ఆఫ్ కోర్స్, మీ వ్యక్తిగత విషయాలు మీవనుకోండి...!'

తేలిగ్గా నవ్వుతూ ప్రక్కనే వున్న జానకిని కొంటెగా చూస్తున్న మూర్తిని చూసి పెద్దగా నవ్వేశాడు రాజా.

మౌనంగా వీళ్ల మాటలు వింటున్న జానకి, భర్త మెరిసే చూపుకు సమాధానంగా చిరునవ్వు నవ్వబోయి ఆగిపోయింది.

'ఎస్. ఎస్. పక్షపాత బుద్ధితోనైనా రచయిత హృదయమంటూ మీకుంది కనుక సరిగ్గానే శెలవిచ్చారు. నిజమే 'ప్రేమకు నిర్వచనం లేదు' వుండకూడదు. సరిహద్దూ లేదు, అసలుండదు కూడ. ఏరా రవి!'

పే.ముక్కల్ని బోర్తిగా పెట్టి మౌనంగా కూర్చున్న రవి కళ్లు అర్థం కాని ఆవేదనతో చెరించాయి.

'మాట్లాడవేరా భగ్న ప్రేమికుడిలా, ఏమిటా ఆ పోజా నువ్వూను. సారీ...' మరింత పెద్దగా నవ్వుతూ రవిని మోచేత్తో పొడిచి తమాషాగా బుజాలెగరేశాడు రాజా.

'సరదాగా పేకాట మొదలుపెట్టి మళ్లా ఈ టాపిక్కెందుకురా...!' భారంగా ధ్వనించింది రవి కంఠం.

'ఏమండీ రాజా మీరింత యాక్టివ్‌గా వుంటారే. మరీ మీ ఫ్రెండెందు కంత దిగులుగా, ఏదో పోగొట్టుకున్నట్టుంటారు? కొంపదీసి ఆయనో భగ్న ప్రేమికుడు కాదు కదా!' చిరునవ్వుతో కుతూహలంగా అంటున్న మూర్తిని చూసి, పెద్దగా, మరింత పెద్దగా నవ్వబోయిన రాజాను, విపరీతమైన దగ్గుతెర కమ్మి ఉక్కిరి బిక్కిరి చేసింది. తెల్లగా పాలిపోయిన మొహాన్ని నీలినీడలు కమ్ముకున్నాయి. బాధను తట్టుకోలేక లేచి నిలబడ్డ రాజాని, ఆత్రుతతో గట్టిగా పట్టుకున్నాడు రవి.

'...మంచినీళ్లు కావాలేమో...ఇందాక స్టేషన్‌లో పట్టినట్టున్నారు కదూ...!' అర్థంకాని బాధతో భర్త నుద్దేశిస్తూ లేవబోయిన జానకి అప్పటికే మర చెంబును రాజాకందివ్వబోతున్న మూర్తిని చూసి నిస్సహాయంగా కూర్చుండి పోయింది.

'నో నో...నై...అన్నెసెసరీ...' పట్టి పట్టి వదులు[illegible], తననింకా పట్టుకున్న రవిని మృదులంగా వారించి మూర్తి చేతిలోని చెంబును అంతకన్నా మృదువుగా నిరాకరించి గబ గబా బాత్‌రూమ్‌లోకి వెళ్లి తలుపులు మూసుకున్నాడు.

కాళ్లు జాపుకుని ముసుగులు తన్ని మరీ పడుకున్న ఇద్దరు ముగ్గురు హైక్లాస్ ప్రయాణీకులు, రాజా చేస్తున్న హడావుడికి, నిద్రా భంగమైందన్న కోపంతో ముసుగులోంచి గుర్రుగా చూసి సభ్యత తెలిసిన వాళ్లవటంవల్ల తిరిగి ముసుగు దన్ని మౌనంగా ముడుచుకు పడుకున్నారు. అప్పటికే నిద్రలోమునిగి గుర్రు పెడుతున్న ప్రయాణీకులు పిడుగుపడ్డా చెలించనంతటి మైకంలో మునిగివున్నారు. నిద్ర పట్టక మిగిలివున్న ఆశావాదులు ముటుకు వీళ్ల వాదోపవాదాలను కుతూహలంగా వింటూ కూర్చున్నారు.

కారుచీకటిని చీల్చుకుని, అన్ని అనుభూతులనూ, వివిధ మనోభావాలనూ, మనస్తత్వాలనూ, కడుపులో నింపుకుని నిండు చూలాలిలా, భారంగా ముందుకు సాగిపోతోంది రైలు.

రైలు పెట్టెలాంటిది మన జీవితం.
రైలు ప్రయాణం లాంటిది మన జీవిత గమనం.

జీవితంలో ఎందర్నో కలుసుకుంటాము. ఎందరితోనో బంధాలు పెంచుకుంటాము. అనుబంధాలను పెంపు జేసుకుంటాము. ఎన్నో విధాలుగా మమతలకూ, మమకారాలకూ నారుపోసి, నీరుపోసి, అనురాగామృతంతో ప్రాణప్రదంగా పెంచి పెద్ద చేసి హృదయంలోనే భద్రపరచుకుంటాము. విడవి వుండలేనంతగా గాఢాబంధాలతో, మనుష్యులతో, మమతలతో పవిత్రబంధన లేర్పరచుకుని.

అవే శాశ్వతం అనుకుంటాము.

అనుకోవాలి —

ప్రేమ పేరిట అనురాగం పేరిట మానవులు పెంచుకొన్న మమతలను క్రూరవిధి అతిక్రూరంగా పరిహసించినప్పుడు, పరిస్థితులు విధించే వియోగానికి కృంగని, విఘాతానికి తట్టుకొని, ఎటికెదురీదే మనస్తత్వం, కాలక్రమేణ పొందగలిగిన మానవుడు ఎంత అదృష్టవంతుడు?

రైలు సాగుతున్నంతసేపూ, సహృదయులైన ప్రయాణికులమధ్య కల్పించుకునే ఆత్మీయత, ఆప్యాయత, అనురాగం, అనుబంధం, అమితంగా పెరుగుతూనే వుంటాయి. ఏదో తెలియని అవ్యాజ భావమేదో, వ్యతంత్రించి ఉదయిస్తుంది.

కానీ—ఆ అర్థంకాని అపారానురాగం రైలు గమ్యస్థానంలో ఆగటంతో, శలవు తీసుకుని, కాలక్రమేణ సమసిపోతుంది. సాధారణంగా ఎప్పుడో గాని, ఏ కొద్దిమందికోగాని, మధురస్మృతిగా మనసులో మెదలదా అనుబంధం. మెదిలినా వెచ్చని హాయినీ వేడి నిట్టూర్పునూ మనసులో నింపి, మరుక్షణంలో తప్పుకుంటుంది.

ఈ సత్యాన్నే జీవితంలోనూ అన్వయించుకుని, ఎటువంటి మనఃక్లేశాన్నయినా ఎటువంటి వియోగ బాధనైనా మరచి, ధైర్యంగా తల ఎత్తి గుండె ధైర్యంతో ముందుకు సాగడం, ఆత్మస్థైర్యం, మనో నిగ్రహం ఎందరికుంటుంది—

మెల్లగా తల ఎత్తి జానకిని సూటిగా చూశాడు రవి.

అర్థం చేసుకోలేని భావాలతో విసరితంగా చలించింది జానకి మనసు. సన్నని నీటిపొరలు ఆమె కళ్లను కమ్ముకున్నాయి.

విసురుగా వీస్తున్న గాలి జానకికి హిమవంతంగా తగులుతోంది. రేగిన జుట్టు



ముదురును అల్లుకి పెడుతున్నా తీయంకరంగా అరుస్తూ ముందుకు పరుగులు పెడుతున్న రైలు గమనాన్ని గుర్తించనంతటి తూగివిలా విశ్రాంతంగా కూర్చున్న జానకి మొహాన్ని చిమ్మచీకటి కమ్ముకుంటూ, చిరుదీపాలు వెలుగునిస్తూ, రైలు ఉరకలు పెడుతూ ముందుకు సాగిపోతోంది.

ఒకరు గంభీరంగా, మరొకరు మౌనంగా వుండిపోవడంతో, ఏం చెయ్యాలో తోచని మూర్తి పేకను ఒకటిగా చేర్చి కత్తెరవేస్తూ కూర్చున్నాడు.

బాత్‌రూమ్ తలుపులు తెరుచుకొని, కందిన మొహాన్ని కర్చీఫ్‌తో తుడుచుకుంటూ వచ్చిన రాజా మౌనంగా కూర్చుండిపోయిన ముగ్గురినీ చూసి పరిహాసంగా నవ్వాడు.

'అదేమిటి? కాలం స్తంభించిపోయినట్టు కూర్చున్నారు...భలేవారేనే మీరు...!' కులాసాగా నవ్వుతూ, సిగరెట్ను తీసి వెలిగిస్తూ, రవి కొకటి అందించి, మూర్తికికూడ ఇవ్వబోయి చేయి వెనుకకు తీసుకున్నాడు.

'ఓ. అయామ్ సారీ. జానకిదేవిగారు మిమ్మల్ని సిగరెట్ జోలికి పోవద్దని శాసించారన్నారు కదూ. అదృష్టవంతులు. పతి ఆరోగ్యమే మహాభాగ్యంగా తలచగల

భార్యలు చాలా అరుదుగా వుంటారు... బిమీన్—వుంటారనుకుంటాను. రియల్లీ అయామ్ అప్రిషియేటింగ్ హర్ లవ్ అండ్ అఫెక్షన్ టువార్డ్స్ యూ...!'

బలంగా సిగరెట్ దమ్ము లాగుతూ, దట్టమైన పొగను గాలిలోకి వదిలి తదేకంగా చూస్తూ కూర్చుండిపోయాడు రాజా.

కిటికీ బయటకు తలపెట్టి శూన్యంలోకి చూస్తూ వుండిపోయింది జానకి. ఎటో చూస్తున్న రవికళ్లలో అర్థం లేని ఆవేదనలు సుళ్లు తిరుగుతున్నాయి.

'మీరు బ్రహ్మచారులు కనుక అలా మాట్లాడుతున్నారు. అందుకనే మీకు జీవితంలో ఇంకా అనుభవం లేదంటాను. మన సాంప్రదాయం ప్రకారం, అగ్నిసాక్షిగా, మూడు ముళ్లూ వేసిన మరుక్షణంలోనే, భార్యా భర్తలమధ్య ఎన్నో జన్మల అనుబంధం స్థిరపడి పోతుంది. ఒకరికోసం వొకరు ఎంతటి త్యాగాలను చెయ్యటానికైనా వెనుకాడనంతటి మహత్తు వుంటుందా దాంపత్య బంధంలో. మీకూ పెళ్లి చేసుకుంటే తెలుస్తుంది...!'

సన్నగా నవ్వుతూ వోరగా జానకిని చూశాడు మూర్తి.

కళ్లు మూసుకుని మగతనిద్రలో వున్నట్టనిపించింది జానకి.

'ష్యూర్...తప్పక పెళ్లిచేసుకుంటాను. మీ జంటను చూస్తుంటే, నాకూ పెళ్లి చేసుకోవాలనే కోరిక కలుగుతోంది...!'

దట్టమైన సిగరెట్‌పొగ రాజా మొహాన్ని కప్పివేసింది.


'తాంక్యూ...! మీ పెళ్లికి మమ్మల్ని పిలవటం మర్చిపోకండి. ఎక్కడున్నా సరే మీ ముఖ్య అతిథులుగా ముందుగానే వచ్చి కూర్చుంటాము.'

'ష్యూర్...ష్యూర్...!'

కులాసాగా నవ్వుతున్న మూర్తిని చూస్తూ ఏదో అనబోయిన రాజా గొంతులో పొగ అడ్డుగా నిలిచింది.

అప్పుడప్పుడు దగ్గు వస్తుందంటూ, మళ్లీ...అదే అంత ఫ్రీక్వెంట్‌గా సిగరెట్ తాగక పోతేనేం ... అఫ్‌కోర్స్...నా కడిగేటంతటి మనువు లేకపోయినా యామె కో హెసెంబర్...!

మూర్తి మాటలకు అడ్డు తగులుతూ మధ్యలో అన్నాడు రాజా



'చనువుండటం వుండకపోవటం అనేది వ్యక్తుల అనుబంధం మీద ఆధారపడి వుండదు మూర్తిగారూ. ఆ ఆత్మీయత ఒకోసారి క్షణాలమీదే రావచ్చు... క్షణ క్షణానికీ పెరగనూ వచ్చు...సో దేరీజ్ నో లిమిట్ ఫర్ దట్...!' ఆఖరి దమ్ము మరింత గట్టిగా లాగి, సిగరెట్ పీస్‌ను క్రింద పడేసి బలంగా బూట్ కాలి క్రింద నలిపి వేశాడు.

వహాసంగా అటే చూస్తున్న జానకి తల వాల్చుకుంది

అప్పుడే జానకిని చూసిన రవి శూన్యంలోకి దృష్టి మరల్చుకున్నాడు.

'చూశారా. మీరే వప్పేసుకున్నారు దానికి. మీరన్న ఆ ఎఫెక్షన్...ఇద్దరు మగవాళ్ల మధ్యనైతే అనుబంధంగా మారుతుంది. అదే ఆపోజిట్ సెక్స్... ఐతే...లవ్వెట్ ఫస్ట్‌సైట్ అంటారు చూశారూ...!'

'చూడలేదు విన్నాను. ఐనా ఆ మాటల మీద నా కసలు కాన్ఫిడెన్స్‌కూడ లేదు.

వక్కనంగా కూర్చున్న రవి భుజాలను పట్టి కుదుపుతూ, చిరునవ్వుతో అన్నాడు రాజా.

'మైగాడ్. ఐతే అసలు సృష్టిలో ప్రేమనేదే లేదంటారా? దానికసలు అర్థమే లేదా మీ దృష్టిలో...'

విస్మయంతో ముందుకు వంగాడు మూర్తి.

'లేదనుకుంటాను. మీరనే ప్రేమకు నా డిక్షనరీలో అర్థం సెక్స్. మొదటి చూపులో మెరిసి కలిసిపోయేది మీరనుకునే ప్రేమ ఎంతమాత్రం కాదు. అనేక కోరిక. మనసును దహించి పిచ్చివాణ్ని చేయగల ఒక మహాశక్తి. ఎంతటి వాడినైనా దహించివేయగల అగ్నిశిఖ. కళ్ళు కలవగా మనసును స్పందింపజేసేది ప్రేమ కాదండీ. మనం కల్పించుకునే తీయని కోరిక. దానినే సంస్కార యుతంగా ప్రేమ అంటారు కవులు. నీలాంటి సామాన్యులు అయితే, సెక్స్ ... అని నిర్వచనం ఇస్తారు...'

తన వంక అదోలా చూస్తున్న రవి భుజం తడుతూ, మూర్తిని చూసి మందహాసం చేశాడు రాజా.

పెరుగుతున్న చీకటిలో కిటికీకి తల వాల్చుకుని కళ్ళు మూసుకుంది జానకి.

'భలే వారండీ మీరు. పవిత్రమైన ప్రేమా, తుచ్ఛమైన శరీర వాంఛలూ, ఒకటే నంటారే మీరు! అబ్బే...బొత్తిగా అనుభవం లేకుండా మాట్లాడుతున్నారు...!'

మూర్తి మాటలకు నవ్వుకుంటూ మరొక సిగరెట్ వెలిగించాడు రాజా.

'చూడండి .రాజా టాపిక్ వచ్చింది కనుక అడుగుతున్నాను. మీ రన్నట్టు మనుష్యుల్లో ప్రేమ అనే పదార్థమే లేక పోతే, మన చరిత్రల్ని, చరిత్రకారుల్ని, వారు మన కందించిన ప్రేమగాథలని, ప్రేమ మూర్తులనీ, వారు చేసిన త్యాగాలని, గుర్తించి గౌరవించే అవసరమే మీకు కలగ దనుకుంటాను...'

'అసలు కలగదు!'

కాలి మసి అవుతున్న సిగరెట్‌ను, వినోదంగా చూస్తూ అన్నాడు రాజా.

'డోంట్‌బి సెల్ఫిష్ మిష్టర్ రాజా... సారీ కొద్దిపాటి ప్రయాణంలోనే ఇంత చనువును తీసుకుంటున్నాను.'

'నెవర్‌మైండ్!' పొగను విలాసంగా వొదులుతూ మూర్తివే చూస్తున్నాడు

'థాంక్యూ...మీరు శరత్ నావెల్స్ ఎప్పుడైనా చదివారా?'

'మీ కెందుకొచ్చింది అనుమానం. ధారాళంగా చదివాను అందులో దేవదాసు...!'

'నాకు నిద్ర వస్తోంది రాజా...!' ఇబ్బందిగా కదిలాడు రవి.

'అరే మీ ఫ్రెండ్‌కి ప్రేమ గాథలు వినటానికే భయంలా వుందే...!' పరిహాసంగా నవ్వాడు మూర్తి.

'అంటే ... అన్నీ కాదు... ముఖ్యంగా ఆ దేవదాసు పాత్రంటే మా వాడికి...!' మృదువుగా రవి వీపు నిమురుతూ మందహాసం చేశాడు రాజా.

'పాత్రలను తల్చుకుంటేనే ఇంత భయపడే వాడివి...ఇంక జీవితంలో ఎలా పైకొస్తావురా ఎలా బ్రతుకుతా వసలు?'

ప్రేమతో గుచ్చి గుచ్చి చూస్తున్న రాజా చూపులకు రవి హృదయం అర్థంకాని బాధతో తల్లడిల్లి పోయింది.

'మా వాడంతేనండీ. చాలా సెన్సిటివ్.

కూరలూ గుణాలూ :

# బెండకాయ

ఇది అంత తేలికగా జీర్ణమయ్యే కూరకాదు. ఉష్ణతత్వం గల శరీరులకు యిది చలవ చేస్తుంది. ప్రేవులు అరియుండుటను పోగొడుతుంది.

మిక్కిలి లేతకాయలు ఒకటిగాని, రెండుగాని ఉదయంవేళ కనీసం పదిహేనుదినాలు పుచ్చుకున్నట్లయితే, ఇంద్రియనష్టం ఉన్నట్లయితే అది తగ్గుతుంది.

ఈకూర ఎక్కువగా తిన్నట్లయితే కడుపు నొప్పెడుతుంది. వాతశరీరుల పొట్టను ఉబ్బు చేస్తుంది.

దీని దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1. జీలకర్ర 2. వుల్లిపి మజ్జిగ 3. నీళ్ళతోగాని, వుల్లని మజ్జిగతోగాని ఉడకపెట్టి. వార్చి పోగపడం.

సేకరణ :— ఆకొండి నారాయణమూర్తి

ఇలాంటివాటికి లోకంలో వీలా ప్రతుకు తాగా అని అనుమానం వస్తూ వుంటుంది నా కప్పుడప్పుడు.'

తేలిగ్గా నవ్వాడు మూర్తి.

'దానిదేముందండీ ఎటువంటి వాతా వరణాన్నయినా తేలిగ్గా మార్చి వేయగల మహత్తు వుంది మీలో. మీరు తోడుగా వుంటే...!'

'అవును వుండగలిగితే బాగానే వుంటుంది...'

సిగరెట్ కొసనుండి రాలిన మసిని పరాన్నంగా చూస్తూ వుండిపోయాడు రాజా.

'పోనీ ఈ టాపిక్‌ని ఇంతటితో ఆపేద్దాం. మిత్రుండ్ కంతగా ఇష్టం లేనప్పుడు ఎందుకతన్ని బాధ పెట్టటం—'

'నో నో...యుమస్ట్ కంటిన్యూ...!'

'ప్లీజ్...రాజా...'

ఎటువంటి వారినైనా కదిలించి వేయ గల భావం రవి కళ్ళలో స్పష్టంగా రాజా కొక్కడికే కనిపించింది.

మొహం ప్రక్కకి తిప్పుకుని అదోలా నవ్వాడు రాజా.

'అరె నువ్వెక్కడ దొరికావురా. తర్కం మంచి రసపట్టులో వుంటే వెధవ గొడవా చేస్తావు. బతికున్న నాలుగురోజాలూ... నిద్రలోనే గడిచిపోతే ... ఇటువంటి అమూల్య క్షణాలు, విలువైన వాదాలు... మళ్లీ రమ్మంటేమటుకు వస్తాయా నిద్ర దేముంది...యుకెన్‌స్లీప్ ఆఫ్టర్‌వర్డ్స్...!'

ఇబ్బందిగా కదిలిన జానకిని బరువుగా చూసి తల వాల్చాడు రవి.

శూన్యంలోకి చూస్తున్న జానకిని ఒక్కక్షణం చూసి చిరునవ్వుతో మూర్తిని చూశాడు రాజా.

'ప్రొసీడ్...మిస్టర్ మూర్తి...!'

'ఇందాక 'అందులో దేవదాసు' అంటూ ఆపేశారే...ఆ పాత్ర మీకంతగా నచ్చిందా?'

'ఏమో నాకు తెలియదు' బరువుగా తన తొడమీద పడిన రవిచేతిని మృదువుగా నిమురుతూ వుండిపోయాడు.

విచిత్రంగా చూశాడు మూర్తి. అతే ఎటువంటి అభిప్రాయం లేకుండానే చదివా దన్నమాట—పోనీ—దేవదాసు పాత్ర మీద మీ అభిప్రాయం ఏమిటి?'

'ఏం శరత్ మీ అభిమాన రచయితా?' మరొక సిగరెట్‌ను వెలిగించి వెలుగుతున్న కొసను తదేకంగా చూస్తూ అన్నాడు రాజా.

'అఫ్‌కోర్స్...నా శరత్‌గురించి కాదు నే నడిగేది...అతను సృష్టించిన దేవదాసు పాత్ర...!'

'అది శరత్ అపూర్వసృష్టి', నిర్లక్ష్యంగా నిదానంగా చూశాడు రాజా.

'కావచ్చు కానీ అదే నిజమైన పాత్ర అనుకుని ఆ పాత్ర మీద మీ అభిప్రాయం చెప్పండి.'

'నెవ్వర్...అటువంటి బలహీనమైన పాత్రలంటే నా కసహ్యం. కనీసం నా అభిప్రాయం చెబుదామన్నా...నా మనసంగీకరించటం లేదు...' పరాన్నంగా కూర్చున్న ముగ్గుర్నీ ఒక్కసారి చూసి...వేముకు వాలి గట్టిగా పీల్చిన పొగను విలాసంగా వదిలి ఒక్కక్షణం అలాగే వుండిపోయాడు.

'—అయినా అడిగారు కనుక చెబుతున్నాను...అంత గాఢంగా పార్వతే కావాలనుకున్న దేవదాసు, సంఘానికీ, తల్లిదండ్రులకీ భయపడి పిరికివాడిలా ముందర ఎందుకు పారిపోవాలి? పార్వతి లేనిదే జీవించలేనన్నభావం అతని కప్పుడు రాలేదా?...చేతులు కాలాక ఆకులు పట్టుకుని ఏం లాభం?—తన జీవిత భాగస్వామినిని ఎన్నుకునే విషయంలోనే స్వతంత్రించలేక పోయాడు...అతి ముఖ్యవిషయంలోనే పిరికితనం చూపించిన దేవదాసుతో ఆ పార్వతి పెళ్ళాడినా సుఖపడివుండేది కాదేమో...!'

రెండు మోకాళ్ళమధ్యా తల దూర్చి కూర్చున్న జానకి వైపు చూస్తున్న రవి...అదోలా తనని చూసిన రాజా కళ్ళలోని భావాలను చదవలేక, చదివే శక్తి లేక...చూపులు తిప్పుకున్నాడు భారంగా.


'నన్నడిగితే దేవదాసు పాత్రకన్నా పార్వతి పాత్రే ఎంతో ఉన్నతమైనదంటాను. తండ్రి మాటను నిలబెట్ట గలిగింది...మరొకతనిని పెళ్లిచేసుకుని... ఆ సంసారాన్ని సరిదిద్దగలిగింది.'

'ఏం జానకీ. పడుకుంటావా?' జానకి దీర్ఘ నిట్టూర్పుతో ప్రక్కకి జరిగి చోటిచ్చాడు మూర్తి.

'అబ్బే లేదండీ...!'

మృదువుగా నిరాకరించి మొహం ప్రక్కకి తిప్పుకుంది.

'ఏమండీ మీ శ్రీమతికూడ, మావాడి లాగే నాకు సెన్సిటివ్ అనుకుంటాను!'



రవి కళ్ళలోకి అదోలా చూస్తూ మూర్తిని చూసి నవ్వాడు రాజా.

'చాలా. దేవదాస్ పిక్చరుకు వెళ్ళి వారం రోజులు అన్నహారాలు లేకుండా ఏడుస్తూ పడుకుంది.'

'ఓ...ష లైట్ స్టాప్ దిస్ మేటర్!'

'నో నో మనకా ఇప్పట్లో నిద్ర పట్టేటట్టు లేదు. ఊరికే కూర్చునిమటుకేం చేస్తాం...!' చిరునవ్వుతో రాజా సమర్థనను స్వీకరించిన మూర్తి మందహాసం చేశాడు.

'ఐతే మీకు పార్వతి పాత్ర నచ్చిందన్నమాట. చూడండి మిష్టర్ రాజా. ఈ రోజుల్లోనే పెద్దవాళ్ళ మాటలను ఎదిరించలేక, పెంచుకున్న ప్రేమకూ, ప్రేమించినవారికీ దూరమై మానసికంగా దగ్గరైనవాళ్ళూ, అవుతున్నవాళ్ళూ, అనేకమంది వున్నారు. ఇప్పుడే ప్రేమ వివాహాలు సాధ్యపడటంలేదు. అందులో ఒక సామాన్య యువతిని ప్రేమించిన జమీందారుబిడ్డ దేవదాసు. ఆవేశమే కానీ ఆలోచన లేని అతను తొందరపడ్డా, అతని మనస్తత్వం పూర్తిగా తెలిసిన పార్వతి, అలా తొందరపడి వుండవల్సింది కాదు.'

'మీరెన్నయినా చెప్పండి. దేవదాసుది చాల బలహీనమైన పాత్ర. ఐ డోంట్ లైక్ ఇట్.'

'ఏరా నా వాదన నీకూ నచ్చలేదా!' ఏమనాలో తోచని రవి తల వాల్చాడు.

ఎందుకో చిన్నగా నవ్వుకున్నాడు రాజా.

రైలు దూసుకు ముందుకు పోతుంటే, సన్నని దీపాల కాంతి. జానకి మొహం మీద వెలిగి ఆరిగి చీకటిని పులిమింది.

'అలా కాదు. ఆ పాత్ర మీ కంతగ ఎందుకు నచ్చలేదో యు మస్ట్ ఆర్గ్యూ. దెన్ ఓన్లీ ఐ యువిల్ యాక్సెప్ట్ ఇట్. ఇందాక అన్నారే. ప్రేమ, సెక్స్, ఒకటేనని, అదే నిజమైతే పార్వతికి దూరమైన దేవదాసు, చంద్రముఖితో ఎందుకు సుఖపడలేకపోయాడు?'

ఎటో చూస్తూ వుండిపోయాడు రాజా.

'ఏమో...!'

'మీరెన్ని విధాలుగా చెప్పినా ఆ పాత్రలో ప్రత్యేకతేమీ నాకు కన్పించటం లేదు. మీ దృష్టిలో అది మరపురాని మహాసృష్టి కావచ్చు. అతని ప్రతిఘటించి [illegible] కాదనను...కానీ...మీ మనసుకూ నా మనసుకూ భేదమనేది వుంది చూశారూ ...అదే మన మతముల్ని రెండు రకాలుగా ఆలోచించేటట్టు చేస్తోంది.

నేనే దేవదాసు కండిషన్లో వుంటే అంత నీచస్థితికి వచ్చినా కాను.

...ఒకవేళ వచ్చినా...అంత దిక్కుమాలిన చావు...' ఆరిపోయిన సిగరెట్‌ను విసిరివేసి కర్చీఫ్‌తో కందిన మొహాన్ని తుడుచుకుని అదోలా నవ్వాడు.

'ఎందుకంటే మనం బ్రతుకుతున్నదీ లైఫ్ ఈజ్ వోన్లీ ఫర్ లివింగ్. యు షుడ్ యాక్సెప్ట్ ది లైఫ్ యాజ్ ఇట్ కమ్స్ దెన్ వోన్లీ యు విల్ బి మోర్ హాపీ...డిటీజ్ వాటయ్ ఫీల్...!'

పెద్ద వెలుగులోకి రైలు ముందుకు వురుకుతుంటే అంతవరకూ బిగుసుకు కూర్చున్న రవి వీపు మృదువుగా తట్టాడు.

'వరంగల్ వచ్చేసిందనుకుంటా...మరి మనం...!'

అర్థంకానట్టు రాజాని చూసిన రవి అర్థం చేసుకున్నట్టు తల వంకించాడు.

భారంగా!'

'అదేమిటండీ హైద్రాబాద్ దాకా వస్తామన్నారుగ!'

వాళ్ళు దిగిపోతున్నారన్న బాధ వ్యాపించింది మూర్తి కళ్లలో.

ఎప్పుడో ఒకప్పుడు ఎక్కడో అక్కడ మనుష్యులు దూరమవటం సహజమేనని తెల్సినా ఆ సహజతని అంగీకరించటానికి ఆ వియోగాన్ని భరించటానికి భయపడతాడు మానవుడు, ఆ అనుబంధం కేవలం రైలు ప్రయాణంలో కలిగినదే ఐతే—

ఆ బాధ—అనుభూతులు కొద్ది రోజులే వుంటాయి.


కానీ—

అది నూరేళ్ళ జీవితానికి—ఎన్నో ఏళ్ళ అనుబంధానికీ, భయంకర మృత్యువు కల్పించే కఠోర శాశ్వత వియోగమే అయితే...

'అవును ముందర హైద్రాబాద్ దాకా వద్దామనే అనుకున్నాము. కానీ...!' హడావుడిగా రవి బెడ్డింగ్ బిగిస్తుంటే సహాయం చేస్తున్న రాజా ఇంకేమనాలో తెలియక ఆగిపోయాడు.

ఎర్రగా కందిన జానకి మొహం లైట్ వెలుగులో ఇప్పుడు స్పష్టంగా కన్పిస్తోంది. 'మా కంపెనీ మీకు బోరు కొట్టలేదు కదా...!' ట్రైన్ వరంగల్ స్టేషన్లో ఒక్క కుదుపున ఆగుతుంటే తనూ లేచి నిలబడ్డాడు మూర్తి.

'నాచురల్ మీరూ మీ శ్రీమతే లేకపోతే ఈ ప్రయాణం ఇంత జయప్రదంగా



లండన్‌లో ఒక 'ఫ్లవర్ షో' సందర్భంగా నటి, బ్రిట్ ఇక్లండ్.

[illegible] కాదు... [illegible]
నట్టు పెట్టుకుంటాను ... నీలు వంటి సంబంధం లేకపోయినా, అంతకు ముందు పరిచయం తెలియకపోయినా...ఎంతో ఆప్తముడంగా...కల్సిపోయాము...విడిచి వెళ్ల అంటే రాజా...!'

ఆ ఆవేదనతో రాజా కంఠం వొణికింది.

ఎంత ఆపుకున్నా రవి కళ్లలో నీళ్లు నిండాయి.

'ఉంటాను మూర్తిగారూ...' బలంగా కరస్పర్శ చేశాడు రాజా.

'జానకీ దేవిగారూ...!' రెండు చేతులూ జోడించి నిలబడ్డ రాజాని చూసి, తడబడుతూ రెండు చేతులు జోడించింది...

'రవీ కూలీని పంపిస్తానుండు...' గబగబా ముందుకు వెళ్లబోతున్న రాజాని ఆపాడు రవి.

'నువ్వెందుకురా ... నేను పిలుస్తానుండు...!'

## పరాజితులు

'హల్లో... ఇలా రావేమిరా నాకెప్పుడే వృద్ధాప్యం వచ్చిందనుకున్నావా? యూ ఆర్ [illegible]...' రవి పిలుపు వినిపించుకోకుండా కళ్లు తిరిగి ముందుకు పడిపోయాడు [illegible].

'చాల విచిత్రమైన మనిషి. ఒకసారి చూస్తే మళ్లీ మనం మర్చిపోలేం. జీవితాన్ని అంతలా తేలిగ్గా చూడగలవాళ్లు చాల అరుదుగా వుంటారు రవిగారూ. మీరూ, నేనూ, ఆయన దగ్గర నేర్చుకోవాల్సింది చాల వుందనుకుంటాను.' మనస్ఫూర్తిగా అంటున్న మూర్తిని బాధగా చూశాడు రవి.

'మీరు చాల పొరబడుతున్నారు మూర్తిగారూ...వాడిని గురించి నిజం మీకు తెలిస్తే...' బాధతో రవి గొంతు పూడుకుపోయింది.

'ఏమిటది?...' ఆతృత నాపుకోలేక [illegible] లేక తల వాల్చాడు రవి.

వొణికే హృదయంతో కిటికీ ఊచను బలంగా పట్టుకుంది జానకి.

'మేము చదువుకునే రోజుల్లో వాడొక అమ్మాయిని ప్రాణాధికంగా ప్రేమించాడు. ఆమె సర్వస్వంగా ఆరాధించాడు—కానీ—అనివార్య పరిస్థితులు వారిని విడదీశాయి...ఆమె మరొకరి ఇల్లాలైంది... ఆ బాధతో ... ఆ దిగులుతో...వాడు తన జీవితాన్నే...నాశనం...చేసుకున్నాడు...

తాగుడుతో కొని తెచ్చుకున్న జబ్బుతో—భయంకరమైన లంగ్ కేన్సర్‌తో తను బ్రతికేది కొద్ది రోజులేనని తెల్సుకుని ఆఖరిసారిగా... ఆ ... అమ్మాయిని చూడాలని...!'

ఇంక చెప్పలేక ... బెడ్డింగ్‌తో... ముందుకు భారంగా ... అతి భారంగా నడుస్తూ వెళుతున్న రవిని స్థాణువుగా చూస్తూ వుండిపోయాడు మూర్తి.

రవి రాకను చూస్తూ దూరంగా, దీనంగా నిలబడిపోయిన రాజా కళ్లు నీళ్లతో నిండాయి.

నీళ్లు నిండిన కళ్లతో, సర్వమూ కోల్పోయి, తననే, పిచ్చిగా చూస్తున్న మరొక 'జత కళ్లను.'

ఆఖరుసారిగా కల్సుకున్నాయి—

ఎన్నో జన్మల మూగవేదన, విడచి జీవించలేని బేలతనం, జీవించి జీవితాన్ని పొందలేనన్న నగ్నసత్యం ఆ కళ్లలో మూగగా తొంగిచూశాయి.

తన కోసమే మృత్యువు నెదిరించి, తన కోసమే ప్రాణాలను నింపుకుని,—ఇప్పటి వరకూ—సజీవంగా కన్పిస్తున్న రాజా రూపం—

—మసక మసగ్గా కన్పిస్తుంటే—

ఆర్తనాదం చేస్తూ రైలు ముందుకు సాగుతుంటే—

—నిస్సత్తువతో వాలిగిపోయింది జానకి— ●

